## నిబద్ధత ప్రశ్నలు

క్రైస్తవునిగా అవ్వాలంటే మీ యొక్క చిత్తమును (ఆశలను) యేసు ప్రభువుకి అప్పగించి ఆయనను తన సొంత రక్షకునిగా మరియు ప్రభువుగా స్వీకరించాలి

ఈ ముఖ్యమైన నిర్ణయం తీసుకునే ముందు, మీకు మీరే ఈ ప్రశ్నలు వేసుకోండి

1. **దేవునితో వ్యక్తిగత సంబంధం కలిగియుండాలని ఇష్టపడుతున్నావా?**
2. **నీవు చేసిన అన్ని పాపములకు క్షమాపణ కావాలనుకుంటున్నావా?**
3. **యేసు ప్రభువు దేవుడని, నీకు బదులుగా సిలువలో మరణించి తిరిగి లేచాడని నీవు నమ్ముతున్నావా?**
4. **యేసు క్రీస్తుని నీ యొక్క జీవితంలోకి ఇప్పుడే ఆహ్వానించి తనని వెంబడించడానికి ఇష్టపడుతున్నావా?**

## క్రీస్తుని ప్రార్థన ద్వారా ఎలా పొందుకోవాలి

నీ యొక్క పాపములు క్షమించబడాలని మరియు ఉచితమైన నిత్యజీవపు బహుమానాన్ని పొందుకోవాలని నీవు ఆశిస్తే, ఇక్కడ సూచించిన ప్రార్థనను దేవుని పట్ల నీకున్న విశ్వాసానికి గుర్తుగా నిజాయితీగా చేయవచ్చు.

**"పరలోక తండ్రీ, నేను నీకు వ్యతిరేకముగా పాపము చేసాను, నేను చేసిన అన్ని పాపములకు నాకు క్షమాపణ కావాలి. యేసు ప్రభువు సిలువలో మరణించి తిరిగి లేచాడని నేను నమ్ముచున్నాను. తండ్రీ, నా యొక్క జీవితమును నీకు ఇష్టానుసారంగా ఉండడానికి నీకు అర్పిస్తున్నాను. యేసు క్రీస్తు నా జీవితములోకి మరియు నా హృదయములోకి రావాలని కోరుకుంటున్నాను. యేసు నామములో ఇది అడుగుచున్నాను. ఆమేన్"**



## ఇప్పుడు ఏం జరిగింది?

**క్రీస్తు నీ జీవితంలోకి వచ్చాడు**

ప్రకటన 3:20 ప్రకారం, యేసు నీ జీవితంలోనికి వస్తానని వాగ్ధానం చేసాడు.

**నిత్యజీవమనే ఉచితమైన బహుమానాన్ని నీవు పొందుకున్నావు**

**I యోహాను 5:11-13 ఏమని వాగ్ధానం చేస్తుందంటే క్రీస్తుని పొందుకున్న ప్రతి ఒక్కరికి నిత్య జీవం కలుగుతుంది.**

"ఆ సాక్ష్యమేమనగా–దేవుడు మనకు నిత్య జీవమును దయచేసెను; ఈ జీవము ఆయన కుమారునియందున్నది. దేవుని కుమారుని అంగీకరించువాడు జీవముగలవాడు; దేవుని కుమారుని అంగీకరింపని వాడు జీవములేని వాడే. దేవుని కుమారుని నామమందు విశ్వాసముంచు మీరు నిత్యజీవముగలవారని తెలిసికొనునట్లు నేను ఈ సంగతు లను మీకు వ్రాయుచున్నాను."

## క్రీస్తులో ఎదగడానికి

1. ప్రతి దినం బైబిల్ చదవండి
2. యోహాను సువార్తతో ప్రారంభించండి
3. ప్రతి దినం ప్రార్థనలో దేవునితో మాట్లాడండి
4. క్రీస్తు పట్ల మీ నిర్ణయాన్ని ఇతరులతో పంచుకోండి
5. క్రీస్తు ప్రాముఖ్యంగా కలిగిన చర్చ్ కి వెళ్ళండి
6. బాప్తిస్మము పొందడం ద్వారా మీ యొక్క విశ్వాసాన్ని కనుపరచండి

⇨ క్రీస్తు పైన ఆధారాల కోసం **Y-Jesus.com** అనే వెబ్ సైట్ కి వెళ్ళండి
⇨ క్రైస్తవ ఎదుగుదల మరియు వనరుల కోసం **Jesusonline.com** అనే వెబ్ సైట్ కి వెళ్ళండి

⇨ యేసు ప్రభువు దేవుడా?
⇨ యేసు ప్రభువు మరణము నుంచి తిరిగి లేచాడా?
⇨ యేసు ప్రభువు నేటి కాలానికి సంబంధించినవాడా?

కాపీరైట్ 2021, జీసస్ ఆన్‌లైన్ మినిస్ట్రీస్
పునరుత్పత్తి మరియు పంపిణీ చేయడానికి మీకు స్వాగతం, కానీ ఈ బుక్‌లెట్‌లోని కంటెంట్‌లను విక్రయించవద్దు లేదా ఎడిట్ చేయవద్దు.





# శాశ్వతమైన సమాధానాలు

## జీవితంలోని అతి ముఖ్యమైన ప్రశ్నలకు

# రెండు నిత్య గమ్యాలు

**యేసు నేర్పించినది:** "ఇరుకు ద్వారమున (పరలోకము) ప్రవేశించుడి; నాశనమునకు (నరకము) పోవు ద్వారము వెడల్పును, ఆ దారి విశాలమునైయున్నది, దాని ద్వారా ప్రవేశించువారు అనేకులు. జీవమునకు పోవు ద్వారము ఇరుకునను ఆ దారి సంకుచితమునై యున్నది, దాని కనుగొనువారు కొందరే." (మత్తయి 7:13-14)

**ఒక రోజున నీయొక్క నిత్య గమ్యము పరలోకము అవ్వాలని దేవుడు ఆశ కలిగియున్నాడు. పరలోకమునకు చేరే సరియైన దారిలో నీవు ఉన్నావేమో తెలుసుకో.**

**శాశ్వతంగా ముఖ్యమైన ఈ ప్రశ్నలకు దయచేసి బదులు ఇవ్వండి:**

1. నీకు, యేసు క్రీస్తు ఎవరు?
2. నీవు చనిపోయిన తరువాత ఏం జరుగుతుందని నీవనుకుంటున్నావు?
3. పరలోకము నరకము ఉందని నీవు నమ్ముచున్నావా? నీవు ఎక్కడికి వెళతావు? ఎందుకు?
4. నీవు నిశ్చయముగా పరలోకానికి వెళతావని ఎలా తెలుసు?

# దేవుని సమాధానాలు

**మనమంతా పాపము చేసాము**

**రోమీయులకు 3:23** "ఏ భేదమును లేదు; అందరును పాపముచేసి దేవుడు అను గ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు."

దేవుని స్వభావానికి విరుద్ధముగా చేసే క్రియలు, పలికే మాటలు లేక ఆలోచనలలో పాపము ఉంటుంది. మనము ఊహించు వాటి కంటే ఎక్కువగా దేవుని యొక్క నైతిక చట్టాన్ని అతిక్రమించాము (యాకోబు 2:10). కాబట్టి మన పరిశుద్ధ దేవుని ఎదుట మనము తప్పు చేసిన వారము. (రోమీయులకు 3:10-12)

**పాపము మనలను దేవుని నుంచి దూరం చేస్తుంది**

**రోమీయులకు 6:23** "ఏలయనగా పాపమువలన వచ్చు జీతము మరణము, అయితే దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తుయేసునందు నిత్యజీవము."

పాపము అనేది మనలను ఆత్మీయంగా దేవుని నుంచి దూరం చేసే ఒక ప్రాణాంతకమైన ఫలం. అయితే శుభవార్త ఏంటంటే, మనము క్షమించబడి యేసు క్రీస్తులో నిత్యజీవాన్ని పొందుకోగలము.



# క్రీస్తు మన పాపాల నిమిత్తం చనిపోయాడు

**రోమీయులకు 5:8** "అయితే దేవుడు మనయెడల తన ప్రేమను వెల్లడిపరచుచున్నాడు; ఎట్లనగా మనమింకను పాపులమై యుండగానే క్రీస్తు మనకొరకు చనిపోయెను."

**యేసు ప్రభువు ఎందుకు వచ్చాడు?**

ఎందుకంటే మన యెడల దేవునికి ఉన్న అపారమైన ప్రేమను బట్టి, యేసు ప్రభువు ఆ సిలువలో మనకు బదులుగా మరణించడం ద్వారా మనము పొందవలసిన శిక్షను ఆయన తీసుకున్నాడు.

మూడు రోజుల తరువాత, తాను దేవుడు అని నిరూపించుకోడానికి యేసు ప్రభువు మరణము నుండి లేచాడు (యోహాను 2:18-20; యోహాను 11:25,26).

**దేవుని యొద్దకు యేసు ప్రభువే ఏకైక మార్గము**

యోహాను 14:6 యేసు – నేనే మార్గమును, సత్యమును, జీవమును; నా ద్వారానే తప్ప యెవడును తండ్రియొద్దకు రాడు.

# నిత్యజీవానికి మూలసిద్ధాంతాలు

**ఒప్పుకో:** నీవు పాపివని మరియు పాపల నుండి దేవుని వైపు తిరగాలని ఆశ కలిగియున్నావని ఒప్పుకో (పశ్చాత్తాపము)

**అపొస్తలుల కార్యములు 3:20** "మీకొరకు నియమించిన క్రీస్తుయేసును ఆయన పంపునట్లును మీ పాపములు తుడిచివేయబడు నిమిత్తమును మారుమనస్సు నొంది తిరుగుడి."

**విశ్వసించు:** యేసు క్రీస్తు దేవుడని విశ్వసించి అంగీకరించు

**రోమీయులకు 10:19** "యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలోనుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించినయెడల, నీవు రక్షింపబడుదువు."

**ఎంచుకో:** క్రీస్తుని పొందుకొని తనని వెంబడించడాన్ని ఎంచుకో

**యోహాను 1:12** "తన్ను ఎందరంగీకరించిరో వారికందరికి, అనగా తన నామమునందు విశ్వాసముంచినవారికి, దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను."

పశ్చాత్తపపడి + విశ్వసించి + పొందుకోవడం = దేవుని బిడ్డగా మారడం



# నిత్యజీవమనే బహుమానాన్ని విశ్వాసముతో పొందుకుంటాము

**ఎఫెసీయులకు 2:8-9** "మీరు విశ్వాసముద్వారా కృపచేతనే రక్షింపబడియున్నారు; ఇది మీవలన కలిగినది కాదు, దేవుని వరమే."

ఒక వ్యక్తి ఎంత మతపరంగా ఉన్నప్పటికీ తన మంచి క్రియల వలన నిత్య జీవాన్ని పొందుకోలేడు.

దేవుడు అందించే నిత్య జీవము ఒక బహుమానము. ఆ ఉచితమైన బహుమానాన్ని పొందుకోడానికి మన యొక్క విశ్వాసాన్ని కేవలం క్రీస్తు పైన ఉంచాలంతే.

**వ్యక్తిగత ఆహ్వానాన్ని బట్టి క్రీస్తుని పొందుకుంటాము**

**ప్రకటన 3:20** యేసు ప్రభువు ఏమంటున్నాడంటే "ఇదిగో నేను తలుపునొద్ద నిలుచుండి తట్టుచున్నాను. ఎవడైనను నా స్వరము విని తలుపు తీసినయెడల, నేను అతనియొద్దకు వచ్చి అతనితో నేనును, నాతో కూడ అతడును భోజనము చేయుదుము."

